అసెంబ్లీస్ ఆఫ్ ది లివింగ్ యెలోహీమ్...

# యుషువ మెస్సీయ నామములో అబద్ద బోధలు

## 1. సున్నతి పొందాలి అనే తప్పుడు బోధ


Dr. Isaac E. Kusuma, D.D.,
Assemblies of the Living Elohim
MALIKIPURAM - 533 253,
Dr. B.R. Ambedkar Konaseema Dist., A.P., India.
Cell : 98493 85038, 94400 85737

సున్నతి బోధ అనునది
ఆది అపోస్తలులకు వ్యతిరేకమైనది
అది అన్యజనులకు అవసరం లేనిది
యూదుల పిచ్చి ఉన్నవాళ్లు చేస్తున్న
పిచ్చి బోధ. మోసపోకండి:

==========================

బ్రదర్ : ఐజక్ ఇ. కుసుమ

# అబ్రాహాము యూదుడా?

# అందుకే సున్నతి ఆయనకు అవసరం అయ్యిందా?

**అబ్రాహాము (అబ్రాము) ఒక అన్యుడు:**
**విగ్రహాలను పూజించిన జనాగమునుండి వచ్చినవాడు:**

యెహోషువ 24:2 యెహోషువ జనులందరితో ఇట్లనెను ఇశ్రాయేలీయుల యెలోహీం అయిన యావె చెప్పునదేమనగా ఆదికాలమునుండి మీ పితరులు, అనగా అబ్రాహాముకును నాహోరుకును తండ్రియైన తెరహు కుటుంబికులు నది (యూఫ్రటీసు) అద్దరిని నివసించి యితర దేవతలను పూజించిరి.
యెహోషువ 24:3 అయితే నేను నది అద్దరినుండి మీ పితరుడైన అబ్రాహామును తోడుకొని వచ్చి కనాను దేశమందంతట సంచరింపజేసి, అతనికి సంతానమును విస్తరింపజేసి, అతనికి ఇస్సాకును ఇచ్చితిని.

**అబ్రాహాము ఒక్క ఇశ్రాయేలుకే మూలపురుషుడు కాడు,**
**అన్యజనులకు సహితం ఆయన తండ్రి.**

ఆదికాండము 18:18 అబ్రాహాము నిశ్చయముగా బలముగల గొప్ప జనమగును. అతని మూలముగా భూమిలోని సమస్త జనములును ఆశీర్వదింపబడును.
ఆదికాండము 26:4 ఏలయనగా నీకును నీ సంతానమునకును ఈ దేశములన్నియు ఇచ్చి, నీ తండ్రియైన అబ్రాహాముతో నేను చేసిన ప్రమాణము నెరవేర్చి, ఆకాశనక్షత్రములవలె నీ సంతానమును విస్తరింపచేసి ఈ దేశములన్నియు నీ సంతానమునకు ఇచ్చెదను. నీ సంతానమువలన సమస్త భూలోకములోని సమస్తజనులు ఆశీర్వదింపబడుదురు.

**అబ్రాహాము హెబ్రీయుడు:**
**ఇశ్రాయేలుగా పిలవబడలేదు.**

ఆదికాండము 14:13 తప్పించుకొనిన యొకడు వచ్చి హెబ్రీయుడైన అబ్రామునకు ఆ సంగతి తెలిపెను. అప్పుడతడు ఎష్కోలు సహోదరుడును ఆనేరు సహోదరుడునైన మమ్రే అను అమోరీయుని ఏలోను వనములో కాపురముండెను. వీరు అబ్రాముతో నిబంధన చేసికొనినవారు.

**అబ్రాహాము హెబ్రీయుడు: ఇశ్రాయేలుగా పిలవబడలేదు.**
**ఆయన హెబ్రీయుల యెలోహీం (దేవుడు) అని వ్రాయబడివుంది**

అంతకు ముందు ఆయన ఆదాము అవ్వల
యెలోహీం (దేవుడు) అని చెప్పినా అతిశయోక్తికానే కాదు.

1. నిర్గమ 3:18 హెబ్రీయుల యెలోహీం
2. నిర్గమ 5:3 హెబ్రీయుల యెలోహీం
3. నిర్గమ 7:16 హెబ్రీయుల యెలోహీం
4. నిర్గమ 9:4 హెబ్రీయుల యెలోహీం
5. నిర్గమ 9:13 హెబ్రీయుల యెలోహీం
6. నిర్గమ 10:3 హెబ్రీయుల యెలోహీం

అబ్రాహాము ముందు వారికి సున్నతి లేదు, వారిని సున్నతి చేయించుకోమని యెలోహీం వారికి చెప్పలేదు. అలాగని సున్నతి యూదులది అనడానికి మీకు వాక్యాధారము ఏమీలేదు. అబ్రాహాము హెబ్రీయుడే గాని ఇశ్రాయేలీయుడు కాడు. ఇశ్రాయేలీయుడుగా పిలవబడలేదు. గనుక మీరు అతిశయపడనక్కరలేదు.

**యోనా సహితం**
**నేను హెబ్రీయుడను అని అంటున్నాడు:**

యోనా 1:9 అతడు వారితో ఇట్లనెను నేను హెబ్రీయుడను; సముద్రమునకును భూమికిని సృష్టికర్తయై ఆకాశమందుండు దేవుడైయున్న యెహోవాయందు నేను భయభక్తులుగల వాడనై యున్నాను.

**అపోస్తలుడైన సౌలు సహితం**
**నేను హెబ్రీయుడను అని అంటున్నాడు:**

2 కోరింథీయులకు 11:22 వారు హెబ్రీయులా? నేనును హెబ్రీయుడనే. వారు ఇశ్రాయేలీయులా? నేనును ఇశ్రాయేలీయుడనే. వారు అబ్రాహాము సంతానమా? నేనును అట్టివాడనే.

తరువాత ఆయన మీ పితరుల యెలోహీం అని పిలవబడ్డాడు:
నిర్గమ 3:13 మీ పితరుల యెలోహీం
నిర్గమ 3:15 మీ పితరుల యెలోహీం
నిర్గమ 3:16 మీ పితరుల యెలోహీం

**తరువాత ఇశ్రాయేలీయుల యెలోహీం (దేవుడు)**
**అని పిలవబడ్డాడు:**

సంఖ్యా 16:9.................ఇశ్రాయేలీయుల యెలోహీం
1.సమూయేలు 17:46.....ఇశ్రాయేలీయులలో యెలోహీం
2.సమూయేలు 23:3 ....ఇశ్రాయేలీయుల యెలోహీం
1.దిన 5:26...................ఇశ్రాయేలీయుల యెలోహీం
2.దిన 6:14 .................యావె ఇశ్రాయేలీయుల యెలోహీం
యెషయ 44:6 ............ఇశ్రాయేలీయుల రాజైన

**యూదుల యెలోహీం (దేవుడు) అని వ్రాయబడింది:**

ఎజ్రా 5:5 యూదుల యెలోహీం (దేవుడు)

**యూదులకు మాత్రమే యెలోహీం కాదు**
**అన్యజనులకును ఆయనే యెలోహీం అని చెప్పబడినది:**

రోమీయులకు 3:29 యెలోహీం యూదులకు మాత్రమే యెలోహీం?
అన్యజనులకు యెలోహీం కాడా? అవును, అన్యజనులకును యెలోహీం.

**అన్యజనాంగానికి సున్నతి అవసరం లేదని**
**అ.కార్య 15వ అధ్యాయములో ఖండితముగా చెప్పబడినది.**

అది వారికి రాయితీగా ఇవ్వబడినది. అపోస్తలుడైన సౌలు యూదుల పిల్లలకే సున్నతి అవసరం లేదని చెపుతుంటే (అ.కార్య 21:21) అన్యజనులైన మనకెందుకు?

అ.కార్య 21:21. అన్యజనులలో ఉన్న యూదులు తమ పిల్లలకు సున్నతి చేయకూడదనియు, మన ఆచారముల చొప్పున నడువకూడదనియు నీవు చెప్పుటవలన వారందరు మోషేను విడిచిపెట్టవలెనని నీవు బోధించుచున్నట్టు వీరు నిన్నుగూర్చి వర్తమానము వినియున్నారు.

**1, యూదయ నుండి వచ్చిన కొందరు వచ్చి**
**అపోస్తలుల బోధకు వ్యతిరేకముగా ఆడుతున్న**
**నాటకం ఈ సున్నతి బోధ:**

అ.కార్య 15:1. కొందరు యూదయనుండి వచ్చి మీరు మోషే నియమించిన ఆచారము చొప్పున సున్నతి పొందితేనే గాని రక్షణ పొందలేరని సహోదరులకు బోధించిరి.

**2, ఇది కేవలం కపట సహోదరులు**
**ఆడుతున్న నాటకం.**

గలతీ 3. అయినను నాతోకూడనున్న తీతు గ్రీసు దేశస్థుడైనను అతడు సున్నతి పొందుటకు బలవంతపెట్టబడలేదు. 4. మనలను దాసులుగా చేసికొనవలెనని మెస్సీయ యషువ వలన మనకు కలిగిన మన స్వాతంత్ర్యమును వేగుచూచుటకు, రహస్యముగా తేబడి దొంగతనముగా ప్రవేశించిన కపట సహోదరులవలన జరిగినది.

**3, ఇది పరిసయ్యుల**
**పులిసిపోయిన బోధ:**

అ.కార్య 15. పరిసయ్యుల తెగలో విశ్వాసులైన కొందరులేచి, అన్యజనులకు సున్నతి చేయింపవలెననియు, మోషే ధర్మశాస్త్రమును గైకొనుడని వారికి ఆజ్ఞాపింపవలెననియు చెప్పిరి.

**4, అన్యజనులకు ఇది మోయలేని కాడి:**
**శోధకుల సిద్ధాంతము:**

అ.కార్య 15:10. గనుక మన పితరులైనను మనమైనను మోయలేని కాడిని శిష్యుల మెడమీద పెట్టి మీరెందుకు యెలోహీం శోధించుచున్నారు?

**5, రక్షణతో సంభంధము లేనిది:**

అ.కార్య 15:11.సర్వాధికారి అయిన యషువ కృపచేత మనము రక్షణ పొందుదుమని నమ్ముచున్నాము గదా? అలాగే వారును రక్షణ పొందుదురు అనెను.

**6, అన్యజనులను కష్టపెట్టే కార్యక్రమము ఇది:**

అ. కార్య 15:19. కాబట్టి అన్యజనులలోనుండి యెలోహీం వైపు తిరుగుచున్నవారిని మనము కష్టపెట్టక 20. విగ్రహ సంబంధమైన అపవిత్రతను, జారత్వమును, గొంతుపిసికి చంపినదానిని, రక్తమును, విసర్జించుటకు వారికి పత్రిక వ్రాసి పంపవలెనని నా అభిప్రాయము.

**7, అపోస్తులుల బోధనుండి విడిపోయి వెళ్ళిన**
**దొంగలు చేస్తున్న తప్పుడు పనులు ఇవి:**
**విశ్వాసులను కలవరపరచడం,**
**వారి మనస్సులను చెరపడం తప్ప**
**ఇందులో ఏమీలేదు:**

అ.కార్య 15:24. కొందరు మాయొద్దనుండి వెళ్లి, తమ బోధ చేత మిమ్మును కలవరపరచి, మీ మనస్సులను చెరుపుచున్నారని వింటిమి. వారికి మే మధికారమిచ్చియుండలేదు

8, పరిశుద్ధాత్మకు వ్యతిరేకమైన కార్యము ఇది:
దూరంగా ఉండవలసినది,
క్షేమకరంగా ఉండవలసినది

అ.కార్య 15:29. ఈ అవశ్యమైన వాటికంటె ఎక్కువైన యే భారమును మీ మీద మోపకూడదని, పరిశుద్ధాత్మకును మాకును తోచెను. వీటికి దూరముగా ఉండుటకు జాగ్రత్తపడితిరా అది మీకు మేలు. మీకు క్షేమము కలుగును గాక.

9, అంతియొకయలోను, సిరియలోను, కిలికియలోను
నివసించుచు అన్యజనులు అపోస్తులుల బోధలో ఉండిరి:
(వీరు సున్నతి సంభంధుల ద్వారా మోసపోకుండా సంతోషంగా ఉన్నారు)

అ. కార్య 15:23. వీరు వ్రాసి, వారిచేత పంపిన దేమనగా అపొస్తలులును పెద్దలైన సహోదరులును అంతియొకయలోను, సిరియలోను, కిలికియలోను నివసించుచు అన్యజనులుగా నుండిన సహోదరులకు శుభము. 31. వారు దానిని చదువుకొని అందువలన ఆదరణ పొంది సంతోషించిరి.

10, సున్నతి సంభంధులు అసూయపరులు
మరియు వాదాలు పెట్టుకునే రకాలు:

అ. కార్య 11:2 పేతురు యెరూషలేమునకు వచ్చినప్పుడు సున్నతి పొందినవారు 11:3 నీవు సున్నతి పొందనివారియొద్దకు పోయి వారితోకూడ భోజనము చేసితివని అతనితో వాదము పెట్టుకొనిరి.

12, అపోస్తలుడైన సౌలు ఎందుకు
హింసించబడుతున్నాడో తెలుసా?
జూడాయిజం గాళ్ళు సౌలును ఎందుకు దూషిస్తారో తెలుసా ఇందుకే:

గలతీ: 5:11 సహోదరులారా, సున్నతి పొందవలెనని నేనింకను ప్రకటించుచున్నయెడల ఇప్పటికిని హింసింపబడనేల? ఆ పక్షమున సిలువ విషయమైన అభ్యంతరము తీసివేయబడునుగదా?

13, గ్రీసు దేశస్తుడైన తీతు సున్నతి పొందలేదు:

ఆయనకు రక్షణలేదా?

అంతియొకయలోను, సిరియలోను, కిలికియలోను నివసించుచు అన్యజనులు

వారి సమాజములు సున్నతి పొందలేదు వారికి రక్షణలేదా?

తీతు ఎవరో ఒకసారి మీరు చూస్తారా?

గలతీ 2:3 అయినను నాతోకూడనున్న తీతు గ్రీసు దేశస్థుడైనను అతడు సున్నతి పొందుటకు బలవంతపెట్టబడలేదు.

తీతుకు 1:3 నా నిజమైన కుమారుడగు తీతుకు శుభమని చెప్పి వ్రాయునది.

2 కోరింథీ 7:6 అయినను దీనులను ఆదరించు దేవుడు తీతు రాకవలన మమ్మును ఆదరించెను.

2 కోరింథీ 8:23 తీతు ఎవడని యెవరైన అడిగినయెడల అతడు నా పాలివాడును మీ విషయములో నా జతపనివాడునై యున్నాడనియు; మన సహోదరులెవరని అడిగిన యెడల వారు సంఘముల దూతలును మెస్సీయ మహిమనై యున్నారనియు  నేను చెప్పుచున్నాను.

2 కోరింథీ 12:18 మీయొద్దకు వెళ్లుటకు తీతును హెచ్చరించి అతనితోకూడ ఒక సహోదరుని పంపితిని. తీతు మిమ్మును మోసపుచ్చి యేమైన ఆర్జించుకొనెనా? మేమొక్క ఆత్మవలననే ఒక్క అడుగు జాడలయందే నడుచుకొనలేదా?

14, సున్నతి పొందనివారి మీద సహితం

పరిశుద్ధాత్మ కుమ్మరింపబడినది

అ. కార్య 10:45 సున్నతి పొందినవారిలో పేతురుతో కూడ వచ్చిన విశ్వాసులందరు, పరిశుద్ధాత్మ వరము అన్యజనుల మీద సయితము కుమ్మరింపబడుట చూచి విభ్రాంతి నొందిరి.

15, అక్షర సున్నతి సున్నతే కాదు:

రోమా 2:28 బాహ్యమునకు యూదుడైనవాడు యూదుడు కాడు; శరీరమందు బాహ్యమైన సున్నతి సున్నతికాదు.

రోమా 2:29. అయితే అంతరంగమందు యూదుడైన వాడే యూదుడు. మరియు సున్నతి హృదయ సంబంధమైనదై ఆత్మయందు జరుగునదే గాని అక్షరమువలన కలుగునది కాదు. అట్టివానికి మెప్పు మనుష్యులవలన కలుగదు గాని యెలోహీం వలన కలుగును

**16, సున్నతి లేనివారు సహితం విశ్వాసము**
**ద్వారా నీతిమంతులుగా తీర్చబడుచున్నారు:**

గలతీ 3:30 సున్నతి లేనివారిని విశ్వాసము ద్వారాను, నీతిమంతులనుగా తీర్చును.

**17, సున్నతి లేనప్పుడే అబ్రహాము**
**నీతిమంతుడని తీర్చబడ్డాడు.**

రోమా 4:9 ఈ ధన్యవచనము సున్నతి గలవారినిగూర్చి చెప్పబడినదా సున్నతి లేనివారిని గూర్చికూడ చెప్పబడినదా? అబ్రాహాము యొక్క విశ్వాసమతనికి నీతి అని యెంచబడెననుచున్నాము గదా? 4:10 మంచిది; అది ఏ స్థితి యందు ఎంచబడెను? సున్నతి కలిగి యుండినప్పుడా సున్నతి లేనప్పుడా? సున్నతి కలిగి యుండినప్పుడు కాదు సున్నతి లేనప్పుడే.

**18, సున్నతి లేనివారిని ఎగతాళీ చేయడం**
**అనేది సున్నతి కుక్కలకు అలవాటు:**

ఎఫెసీ 2:11 కాబట్టి మునుపు శరీరవిషయములో అన్యజనులైయుండి, శరీరమందు చేతితో చేయబడిన సున్నతి గలవారు అనబడిన వారిచేత సున్నతిలేనివారనబడిన మీరు 12. ఆ కాలమందు ఇశ్రాయేలుతో సహపౌరులుకాక, పరదేశులును, వాగ్దాన నిబంధనలులేని పరజనులును, నిరీక్షణలేనివారును, లోకమందు యెలోహీం లేనివారునైయుండి, మెస్సీయకు దూరస్థులై యుంటిరని మీరు జ్ఞాపకము చేసికొనుడి.
13. అయినను మునుపు దూరస్థులైన మీరు ఇప్పుడు మెస్సీయ యషువ నందు మెస్సీయ రక్తమువలన సమీపస్థులై యున్నారు.

**19, సున్నతి జూడాయిజానికి సంబంధించినది కాదు:**
**అబ్రహాముకి సంభందించినది:**

అబ్రహాము యూదుడు కాదు, అన్యుడు, హెబ్రీయుడు: యెహోషువ 24:2,3.

యోహాను 7:22 మోషే మీకు సున్నతి సంస్కారమును నియమించెను, ఈ సంస్కారము మోషేవలన కలిగినది కాదు, పితరులవలననే కలిగినది.

**20, సున్నతి సంబంధులు అవిధేయులు,**
**వదరబోతులు, మోసపుచ్చువారు,**
**కుటుంభములను పాడుచేయువారు,**
**అబద్ధికులు, దుష్ట మృగములు,**
**సోమరులగు తిండిపోతులు,**
**కల్పనా కథలు కల్పించి**
**సత్యమునుండి తొలగిపోచేయువారు:**

తీతుకు 1:10 10. అనేకులు, విశేషముగా సున్నతి సంబంధులును, అవిధేయులును వదరుబోతులును మోసపుచ్చువారునై యున్నారు.11. వారి నోళ్లు మూయింపవలెను. అట్టివారు ఉపదేశింపకూడనివాటిని దుర్లాభముకొరకు ఉపదేశించుచు, కుటుంబములకు కుటుంబములనే పాడుచేయుచున్నారు.12. వారిలో ఒకడు, అనగా వారి సొంత ప్రవక్తలలో ఒకడు ఇట్లనెనుక్రేతీయులు ఎల్లప్పుడు అబద్ధికులును, దుష్టమృగములును, సోమరులగు తిండి పోతులునై యున్నారు.13. ఈ సాక్ష్యము నిజమే. ఈ హేతువుచేత వారు యూదుల కల్పనాకథలను, సత్యము నుండి తొలగిపోవునట్టి మనుష్యుల కట్టడలను లక్ష్యపెట్టక, 14. విశ్వాసవిషయమున స్వస్థులగు నిమిత్తము వారిని కఠినముగా గద్దింపుము.

**21, సున్నతి సంభంధులలో కొంతమంది**
**మంచివారు కూడా ఉన్నారు: వీరిని**
**చూస్తే మనకు ఆదరణ కూడా కలుగుతుంది:**

కొలస్సీ 4:11 మరియు యూస్తు అను యేసు కూడ మీకు వందనములు చెప్పుచున్నాడు. వీరు సున్నతి పొందినవారిలో చేరిన వారు, వీరు మాత్రమే యెలోహీం రాజ్యము నిమిత్తము నా జత పనివారైయున్నారు, వీరివలన నాకు ఆదరణ కలిగెను.

**22, బాప్తీస్మమిచ్చు యోహాను, యషువ మెస్సీయ,**
**అపోస్తలుడైన సౌలు, అపోస్తలులు సున్నతులు పొందలేదు:**

వారికి చిన్నప్పుడే వారికి ఏమీ తెలియని సమయములోనే
8వ దినమున సున్నతులు చేసారు:

లూకా 1:59. ఎనిమిదవ దినమున వారు ఆ శిశువుకు సున్నతి చేయవచ్చి, తండ్రి పేరునుబట్టి జెకర్యా అను పేరు వానికి పెట్టబోవుచుండగా 60. తల్లి ఆలాగు వద్దు; వానికి యోహానను పేరు పెట్టవలెనని చెప్పెను.

లూకా 2:21. ఆ శిశువునకు సున్నతి చేయవలసిన యెనిమిదవ దినము వచ్చినప్పుడు, గర్భమందాయన పడకమునుపు దేవదూత చేత పెట్టబడిన యషువ అను పేరు వారు ఆయనకు పెట్టిరి.

పిలిప్పీ 3:5. ఎనిమిదవదినమున సున్నతి పొందితిని, ఇశ్రాయేలు వంశపువాడనై, బెన్యామీను గోత్రములో పుట్టి హెబ్రీయుల సంతానమైన హెబ్రీయుడనై, ధర్మశాస్త్రవిషయము పరిసయ్యుడనై, 6. ఆసక్తివిషయము సంఘమును హింసించువాడనై, ధర్మశాస్త్రము వలని నీతివిషయము అనింద్యుడనై యుంటిని.

23, పరిసయ్యుల తెగలో వాళ్ళ కే
ఈ సున్నతి పిచ్చి:

(అన్యజనులు రక్షణ పొందుతుంటే చూసి ఓర్వలేక వీళ్ళ మీద ఈ భారమైన కాడిని మోపాలని చూసారు)
అ.కార్య 15:5 పరిసయ్యుల తెగలో విశ్వాసులైన కొందరులేచి, అన్యజనులకు సున్నతి చేయింపవలెననియు, మోషే ధర్మశాస్త్రమును గైకొనుడని వారికి ఆజ్ఞాపింపవలెననియు చెప్పిరి.

24, అపోస్తలుడైన సౌలు యూదుల పిల్లలకే
సున్నతి అవసరం లేదని చెపుతుంటే
(అ.కార్య 21:21) అన్యజనులైన మనకెందుకు?

అ.కార్య 21:21 అన్య జనులలో ఉన్న యూదులు తమ పిల్లలకు సున్నతి చేయకూడదనియు, మన ఆచారముల చొప్పున నడువకూడదనియు నీవు చెప్పుటవలన వారందరు మోషేను విడిచిపెట్టవలెనని నీవు బోధిం

25, సున్నతి పొందటం ముఖ్యం కాదు:
యెలోహీం ఆజ్ఞలు అనుసరించడమే ముఖ్యం:

1 కోరింథీయులకు 7:19 యెలోహీం ఆజ్ఞలను అనుసరించుటయే ముఖ్యము గాని సున్నతి పొందుటయందు ఏమియు లేదు, సున్నతి పొందక పోవుటయందు ఏమియులేదు.
(7:18 సున్నతి పొందినవాడెవడైనను పిలువబడెనా? అతడు సున్నతి పోగొట్టుకొనవలదు; సున్నతి పొందనివాడెవడైనను పిలువబడెనా? సున్నతి పొందవలదు.)

26, సున్నతి ఆల్రెడీ పొందినవారికి పేతురు పరిచారకుడు:
సున్నతి పొందనివారిని అపోస్తలుడైన సౌలు, బర్నబా మొదలగువారు:

గలతీ 2:7 అయితే సున్నతి పొందినవారికి బోధించుటకై సువార్త పేతురుకేలాగు అప్పగింపబడెనో ఆలాగు సున్నతి పొందనివారికి బోధించుటకై నా కప్పగింపబడెనని వారు చూచినప్పుడు, 2:8 అనగా సున్నతి పొందినవారికి అపొస్తలుడవుటకు పేతురునకు సామర్థ్యము కలుగజేసిన వాడే అన్యజనులకు అపొస్తలుడనవుటకు నాకును సామర్థ్యము కలుగజేసెనని వారు గ్రహించినప్పుడు, 2:9 స్తంభములుగా ఎంచబడిన యాకోబు కేఫా యోహాను అను వారు నాకు అనుగ్రహింపబడిన కృపను కనుగొని, మేము అన్యజనులకును తాము సున్నతిపొందినవారికిని అపొస్తలులుగా ఉండవలెనని చెప్పి, తమతో పాలివారమనుటకు సూచనగా నాకును బర్నబాకును కుడిచేతిని ఇచ్చిరి.

27, సున్నతి వలన ఏమీ ఉపయోగంలేదు:
మెస్సీయను నమ్మినవారికి సున్నతి వలన
ప్రయోజనము ఏమీలేదు.

గలతీ 5:2 చూడుడి; మీరు సున్నతి పొందినయెడల మెస్సీయ వలన మీకు ప్రయోజనమేమియు కలుగదని సౌలను నేను మీతో చెప్పుచున్నాను. 5:3 ధర్మశాస్త్రము యావత్తు ఆచరింపబద్ధుడై యున్నాడని సున్నతిపొందిన ప్రతి మనుష్యునికి నేను మరల దృఢముగ చెప్పుచున్నాను. 5:6 యషువ మెస్సీయ నందుండువారికి సున్నతి పొందుటయందేమియు లేదు, పొందకపోవుటయందేమియు లేదు గాని ప్రేమవలన కార్యసాధకమగు విశ్వాసమే ప్రయోజనకరమగును.

28, శారీరక అతిశయము నిమిత్తమే
సున్నతి పొందాలని బోధిస్తారు:

వాస్తవానికి సున్నతిలో ఏమీలేదు:
మెస్సీయ యొక్క మ్రాను విషయములో
హింస మాత్రం పొందరు:

గలతీ 6:12 శరీరవిషయమందు చక్కగా అగపడగోరువారెవరో వారు తాము మెస్సీయ యొక్క మ్రాను విషయమై హింసపొందకుండుటకు మాత్రమే సున్నతి పొందవలెనని మిమ్మును బలవంతము చేయుచున్నారు 6:13 అయితే వారు సున్నతి పొందినవారైనను ధర్మశాస్త్రము ఆచరింపరు; తాము మీ శరీరవిషయమందు అతిశయించు నిమిత్తము మీరు సున్నతి పొందవలెనని కోరుచున్నారు.

29, శారీరక దంబము నిమిత్తం మాత్రమే
సున్నతి పొందమని కోరుతున్నారు:
ఇందులో ఏమీలేదు.

గలతీ 6:13 అయితే వారు సున్నతి పొందినవారైనను ధర్మశాస్త్రము ఆచరింపరు; తాము మీ శరీరవిషయమందు అతిశయించు నిమిత్తము మీరు సున్నతి పొందవలెనని కోరుచున్నారు.

30,, మారుమనస్సు అనేది ముఖ్యం
గాని సున్నతి ఏమీ కాదు:

గలతీ: 6:15 క్రొత్తసృష్టి పొందుటయే గాని సున్నతి పొందుటయందేమియు లేదు,
పొందకపోవుట యందేమియు లేదు.
కొలస్సీ3:11 ఇట్టివారిలో గ్రీసుదేశస్థుడని యూదుడని భేదము లేదు; సున్నతి పొందుటయని సున్నతి పొందక పోవుటయని భేదము లేదు; పరదేశియని సిథియనుడని దాసుడని స్వతంత్రుడని లేదుగాని, మెస్సీయ సర్వమును అందరిలో ఉన్నవాడునై యున్నాడు.

31, సున్నతి సంబంధులు ఎంత దరిద్రంగా
ఉన్నారో ఇక్కడ అపోస్తలుడైన సౌలు చెపుతున్నాడు

1,అవిధేయులు 2,వదరబోతులు 3,మోసపుచ్చువారు 4,తప్పుడు ఉపదేశములు చేయువారు

5,కుటుంబములకు కుటుంబములనే పాడుచేయువారు 6,ఎల్లప్పుడు అబద్ధికులు 7,దుష్టమృగములును, 8,సోమరులగు తిండిపోతులు 9,కల్పనా కథలు చెపుతూ
10. సత్యమునుండి తొలగింపజేస్తారు.

తీతు 1:10. అనేకులు, విశేషముగా సున్నతి సంబంధులును, అవిధేయులును వదరుబోతులును మోసపుచ్చువారునై యున్నారు. 11. వారి నోళ్లు మూయింపవలెను. అట్టివారు ఉపదేశింపకూడనివాటిని దుర్లాభముకొరకు ఉపదేశించుచు, కుటుంబములకు కుటుంబములనే పాడుచేయుచున్నారు.
12. వారిలో ఒకడు, అనగా వారి సొంత ప్రవక్తలలో ఒకడు ఇట్లనెను క్రేతీయులు ఎల్లప్పుడు అబద్ధికులును, దుష్టమృగములును, సోమరులగు తిండిపోతులునై యున్నారు. 13. ఈ సాక్ష్యము నిజమే. ఈ హేతువుచేత వారు యూదుల కల్పనాకథలను, సత్యము నుండి తొలగిపోవునట్టి మనుష్యుల కట్టడలను లక్ష్యపెట్టక,
14. విశ్వాసవిషయమున స్వస్థులగు నిమిత్తము వారిని కఠినముగా గద్దింపుము.

**32, కొంతమంది అబద్ధ బోధకులు**
**సున్నతి బాప్తీస్మమునకు సాదృశ్యము అని చెపుతారు**

అది సుద్ధ తప్పుడు బోధ:
యషువ మెస్సీయకు సున్నతి 8వ దినముననే చేసారు (లూకా 2:21)
రమారమి 30 సంవత్సరముల వయస్సు గలవాడై బాప్తీస్మము పొందాడు (లూకా 3:23)
అటులనే
బాప్తీస్మమిచ్చు యోహాను (లూకా 1:59), అపోస్తలుడైన సౌలు 8వ దినమున సున్నతి పొంది(పిలిప్పీ 3:5) దమస్కు రోడ్డులో యషువ మెస్సీయ ద్వారా దర్శనం పొంది అననీయ ద్వారా బాప్తీస్మము పొందాడు (అ.కార్య 9:18)
గనుక సున్నతికిఈ బాప్తీస్మానికి అసలు సంబంధము లేదు.

**33. సున్నతి బోధ అనునది:**

*1, అసూయపరులైన యూదుల బోధ: ......................అ.కార్య 15:1,2,5*
*2, వివాదములను బేధములను కలుగజేయునది..........అ.కార్య 11:2*
*3, భిన్నమైన సువార్త.........................................గలతీ 1:6*
*4, మెస్సీయ శిష్యులు ఒప్పుకొననిది........................గలతీ 2:5*

5, మెస్సీయ సువార్తను చెరుపునది........................గలతీ 4:7

6, విశ్వాసులను కలవరపరచునది.........................గలతీ 4:7

7, అది శాపగ్రస్తమైనది..................................గలతీ 4:8

8, కపటసహోదరుల ద్వారా వచ్చిన బోధ.................గలతీ 2:4

9, మాయా వేషము కలిగినది............................గలతీ 2:13

10, సువార్త సత్యక్రమము కానిది.........................గలతీ 2:14

11, నీతిమంతులనుగా తీర్చనిది...........................గలతీ 2:16

12, మెస్సీయ మరణమునకు విలువ నివ్వనిది...........గలతీ 2:21

13, విశ్వాసులను భ్రమపరచునది.........................గలతీ 3:1

14, వివేకము కోల్పోవునట్లు చేయునది...................గలతీ 3:1

15, శరీరానుసారమైనది....................................గలతీ 3:3

16, విశ్వాసమును భ్రష్టపరచునది.........................గలతీ 3:5

17, బాలశిక్షకునిగా ఉన్నది...............................గలతీ 3:23

18, దాస్యపు ఆత్మ కలిగినది...............................గలతీ 4:10

19, దాస్యమను కాడి.......................................గలతీ 5:1

20, మెస్సీయ వలన ప్రయోజనము లేనిది..............గలతీ 5:2

21, మెస్సీయ కృపనుండి వేరు చేయునది................గలతీ 5:3

22, ఏమీ ప్రయోజనము లేనిది............................గలతీ 5:6

23, సత్యమునక్కకు అడ్డమైనది..........................గలతీ 5:7

24, సాతాను ప్రేరేపణ కలిగినది...........................గలతీ 5:8

25, పులిపిండి కలిగినది...................................గలతీ 5:9

26, కలవరపరచునది.......................................గలతీ 5:10

27, శిక్షింపబడినది........................................గలతీ 5:10

28, మెస్సీయ శిష్యులను హింసించునది.................గలతీ 5:11

29, నాశనమునకే గాని ఉపయోగము లేనిది............గలతీ 5:15

30, మెస్సీయ మ్రాను విషయమై హింసపొందనిది.......గలతీ 6:12

31, శారీరక ఉప్పొంగు మాత్రమే..........................గలతీ 6:13

32, అక్షరార్థమైనది.........................................రోమా 2:29

33, శారీరక ఆస్పదము  మాత్రమే.........................పిలిప్పీ 4:5

*34, బేధము కలుగజేయునది...............................కొలస్సీ 3:11*

*35, ప్రయోజనము లేనిది..................................1.కొరింథీ 7:19*

*36. పరిసయ్యుల తెగలోని బోధ .........................అ. కార్య 15:5*

పాతనిబంధన ప్రకారం అన్యులు సున్నతి పొందకపోతే తప్పు, కాని క్రొత్త నిబంధన ప్రకారం అన్యులు సున్నతి పొందితే 100% తప్పు అవుతుంది. అంతేకాదు వారు తప్పుడు బోధలలో ఉన్నట్లు లెక్క. ఒక అన్యుడు యూదుడిలా వేషం వెయ్యాలనుకోవడం సుద్ధ తప్పు. అలా వేషం వెయ్యాలనుకుంటే యూదులు చేసినవన్నీ చెయ్యాలి, కాని వీళ్ళు చెయ్యడంలేదే? యూదులు కాకుండా యూదుల వేషం వెయ్యడం అది ఒకరకమైన వేషధారణ ప్రకటన. ప్రకటన 3:9 యూదులు కాకయే తాము యూదులమని అబద్ధమాడు సాతాను సమాజపు వారిని రప్పించెదను; అంతియొకయ, సిరియా, కిలికియలో ఉన్న సమాజములు అన్యసమాజములు అ. కార్య 15:23 తీతు గ్రీసు దేశస్తుడైన అన్యుడు, అందుకే ఆయన సున్నతి అవసరం లేకుండా ఉన్నది గలతీ 2:3. అటులనే అంతియొకయ, సిరియా, కిలికియలో ఉన్న సమాజములు యషువను మెస్సీయగా నమ్మికొనిన అన్యసమాజముల వారు ఎవరూ సున్నతి పొందలేదు. మీరు సున్నతి పొందవలసిన పనిలేదు అని చెప్పి ఆది అపోస్తలులు వారికి లేఖ వ్రాసి పంపించారు. అది వారు అనుకుని చదువుకుని ఎంతో సంతోషంగా ఆదరణ పొంది ఉన్నారు. అ.కార్య 15:23,31.

ఇప్పుడు ఈ సున్నతి బోధ బోధించే ఈ దరిద్రులంతా కూడా ఆనాడు ఆది అపోస్తలులనుండి విడిపోయి వేరయ్యిన ఒక పనికిమాలిన గుంపు మాత్రమే: చూడండి అపోస్తలులు వారి గురించి చెపుతున్న సాక్ష్యము

అ.కార్య 15:24.కొందరు మాయొద్దనుండి వెళ్లి, తమ బోధచేత మిమ్మును కలవరపరచి, మీ మనస్సులను చెరుపుచున్నారని వింటిమి. వారికి మే మధికారమిచ్చి యుండలేదు

1.యోహాను 2:19.వారు మనలో నుండి బయలువెళ్లిరి గాని వారు మన సంబంధులు కారు; వారు మన సంబంధులైతే మనతో కూడ నిలిచియుందురు; అయితే వారందరు మన సంబంధులు కారని ప్రత్యక్ష పరచబడునట్లు వారు బయలువెళ్లిరి.

ప్రకటన 3:9 యూదులు కాకయే తాము యూదులమని అబద్ధమాడు సాతాను సమాజపు వారిని రప్పించెదను;

వీళ్ళే యషువ మెస్సీయ నామములోని సాతాను సమాజము వారు:
వీళ్ళ గురించి యషువ మెస్సీయ ఎప్పుడో చెప్పాడు: నా నామములోనే దొంగలు వస్తారని:

మత్తయి 7:22 ఆ దినమందు అనేకులు నన్ను చూచి ప్రభువా, ప్రభువా, మేము నీ నామమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములను వెళ్ళగొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా? అని చెప్పుదురు.

వీళ్ళు యావె అని అనడం మానేసి ప్రభువా, ప్రభువా, అంటే అదోనై, అదోనై అని అంటుంటారు. వీళ్ళ మాటలను చేతలను బట్టే వీళ్ళు మోసగాళ్ళని మనం గమనించవచ్చు. ఇలాంటి వాళ్ళు యషువ మెస్సీయ సమాజము అని పేరు పెట్టుకున్నా వీళ్ళ క్రియలను బట్టి వీళ్ళను యషువ మెస్సీయ నామములోని సాతాను సమాజము అని మనము గుర్తించవచ్చును. వీళ్ళ బోధను బట్టి వీళ్ళెవరో మనము చెప్పవచ్చును.

యావె అంటే తండ్రి నామము. మనము ఎవరము అయినా మన తండ్రిని తండ్రి పేరు పెట్టి పిలుస్తామా? అంటూ ఏవేవో టెక్నిక్స్ ఉపయోగిస్తూ విశ్వాసులను మోసం చేస్తూ ఉంటారు.

**అవ్వమ్మ ఏ నామములో బిడ్డను కన్నాను అని చెప్పింది?**

ఆది 4:1. ఆదాము తన భార్యయైన హవ్వను కూడినప్పుడు ఆమె గర్భవతియై కయీనును కని యావె దయవలన నేనొక మనుష్యుని సంపాదించుకొన్నాననెను.

**ఏనోషు ఏ నామములో ప్రార్ధన చేసాడు?**

ఆది 4:26. మరియు షేతునకు కూడ కుమారుడు పుట్టెను; అతనికి ఎనోషను పేరు పెట్టెను. అప్పుడు యావె నామమున ప్రార్థన చేయుట ఆరంభమైనది.

మోషేకి యెలోహీం చెప్పిన పేరు ఏమిటి? మోషే ఏ నామములో ధర్మశాస్త్రమంతా వ్రాసాడు? పాతనిబంధనలోని పెద్ద ప్రవక్తలు చిన్న ప్రవక్తలు ఏ నామమున వర్తమానములు అందించారు? అంటే వారంతా తప్పు చేసారా? ఏమి బుద్దిలేని బోధలు ఇవి?

అలనాడు మోషేతో ప్రకటించిన నామము
యావె నామము యావె నామము

యావె నామము సత్యమైనది

యావె నామము నిత్యమైనది

యావె నామము తరతరముల నామము

యావె నామము జ్ఞాపకార్ధ నామము

అని పాడిన పాటలన్నీ మోసమేనా?

ఆది అపోస్తలులైన యూదులందరూ పాత నిబంధనను వదిలి యషువ మెస్సీయ ద్వారా క్రొత్త నిబంధనలోనికి వచ్చి సువార్త ప్రకటిస్తే, మీరేమో క్రొత్త నిబంధన వదిలి పాత నిబంధన వైపు తిరిగి మరీ భ్రష్టులవుతున్నారు. యెరూషలేము నుండి యెరికోకు దిగే మీకేమి తెలుసు సత్యము? మీరు సర్వ సత్యములోనికి వెళుతున్నాము అని అనుకుని భ్రమపడుతూ నాశనములో కూరుకుపోయారు. మీ కౌజుపిట్ట యాజకుడు మిమ్ములను అలా దారి తొలగించేసాడు. వాడి బ్రతుకు దెరువు కోరకు మీరు అగ్నిగుండానికి పాలు అవుతున్నారు. నేడైనా కళ్ళు తెరుచుకోండి. మీ కాపరులు ఏమీ పరమతండ్రి అయిన యావెచే పిలవబడినవారు కారు: మీరే వారిని కోరుకుని ఉంచుకున్నారు. పరమతండ్రిచే పిలవబడితే ఈ క్రింది లక్షణాలు మీ కాపరులకు ఉండాలి. అవి మీ సమాజ కాపరులకు ఉన్నాయా ఒకసారి చెక్ చేసుకుని చూడండి. ఇలాంటి దొంగలను నమ్ముకుని మీరు పరలోకం ఎలా వెళతారు? సవ్యంగా సాగే సమాజములో గొడవలురేపి ఆ సమాజ కాపరిపై నిందలుమోపి ఆ సమాజ విశ్వాసులను దొంగిలించి స్వంత ఊరు వదలకుండా నిజమైన సమాజమునకు ప్రక్కనే వేరొక సాతాను సమాజమును కట్టి నడిపించేవాడు వాడు యెలోహీమైన యావె సేవకుడా? సిగ్గుచేటు సిగ్గుచేటు. వీడ్ని బైబిలు ప్రకారం కౌజుపిట్ట సేవకుడు అని అంటారు, యిర్మీయా 17:11. మీరు ఉంచుకొనిన బోధకులు వాళ్ళు అంతేగాని యెలోహీం అయిన యావె వలన వచ్చినవారు కారు. 2 తిమోతికి 4:3 ఎందుకనగా జనులు హితబోధను సహింపక, దురద చెవులు గలవారై తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమకొరకు పోగుచేసికొని, 4. సత్యమునకు చెవినియ్యక కల్పనాకథల వైపునకు తిరుగుకాలము వచ్చును.
నిజంగా ఆయన సేవ చెయ్యాలనుకున్న వాడికి ఈ క్రింది లక్షణాలు ఉండాలి, లేనప్పుడు వాడు సేవకుడు కాడు: వాడ్ని వెంబడిస్తే నరకానికే వెళ్ళాలి: అది గుర్తుంచుకోండి.

*1, మొట్టమొదటిగా ఆయన పిలుపు ఉండాలి:..............................(అ.కార్య 9:3-6)*

*2, అందరినీ వదిలి, సర్వము వదిలి ఆయనను వెంబడించాలి:*

*(మత్తయి 19:27, మార్కు 10:28, లూకా 18:28)*

*3, యషువ మెస్సీయ నామములో బాప్తీస్మము పొందాలి:...............(అ.కార్య 9:18)*

*4, అనుభవనీయులతో కొంతకాలం సేవలో తిరగాలి: **....................**.(అ.కార్య 9:19,27)*

*5, సమాజము ద్వారా అభిషేకింపబడి సేవకు పంపబడాలి: **............**..(అ.కార్య 13:1-3)*

*6, సువార్త పరిచర్య చెయ్యాలి: **..............................................**(అ.కార్య 13:4,5)*

*7, మంచి సాక్ష్యం పొంది ఉండాలి: **.........................................**...(అ.కార్య 9:27, 2.పేతురు 3:15)*

*8, పూర్తిగా విశ్వాసం మీద ఆనుకుని సేవ చెయ్యాలి: **....................**(మత్తయి 10:9-14)*

*9, అపోస్తలుల ద్వారా సిఫారసు పొందినవారై ఉండాలి: **..................**..(అ.కార్య 15:24)*

*10, అపోస్తలులు సేవను అప్పగించాలి: **...................................**..(గలతీ 2:7)*

మీరు ఉంచుకొనిన మీ ఉంపుడు బోధకులకు ఈ పై లక్షణాలు ఉన్నాయా? ఉంటే నిరూపించండి. బైబిల్లో యెలోహీం పిలిచిన ఏ అపోస్తలుడనయినా తన స్వంత ఊరిలో సేవ చెయ్యమని చెప్పిన దాఖలాలు ఒక్కటైనా ఉన్నాయా? అపోస్తలుడైన సౌలు అద్దె ఇంటిలో ఉండటానికి గల కారణాలు ఏమిటో మీకు తెలుసా?
అ.కార్య 28:30 సౌలు రెండు సంవత్సరములు పూర్తిగా తన అద్దె యింట కాపురముండి, తనయొద్దకు వచ్చువారినందరిని సన్మానించి 31. ఏ ఆటంకమును లేక పూర్ణ ధైర్యముతో యెలోహీం రాజ్యమునుగూర్చి ప్రకటించుచు, సర్వాధికారి అయిన యషువ మెస్సీయనుగూర్చిన సంగతులు బోధించుచు ఉండెను.
మీరు ఉంచుకొనిన మీ ఉంపుడు బోధకులు యావె సేవ కొరకు ఎవరిని వదిలారు? ఏమివదిలారు? పరమతండ్రి అయిన యావె వాళ్ళకు ఇచ్చిన పిలుపు ఏమిటి? సర్వము వదలమంటే (మత్తయి 19:27, మార్కు 10:28, లూకా 18:28) ఎవర్నీ వదలకుండా సేవ చేస్తున్నమని చెపితే మీలాంటి బుద్ధిహీనులు నమ్ముతారు గాని వాక్యం తెలిసిన వారెవరైనా వారిని నమ్ముతారా?

## యషువ మెస్సీయ నామములో ఈ క్రింది బోధలన్నీ బండమీద సర్పపు బోధలు సత్యాన్వేషులు వీటిని విడిచిబయటకు రండి

1. సున్నతి పొందాలి అనే తప్పుడు బోధ
2. తండ్రి వేరు, కుమారుడు వేరు అనే తప్పుడు బోధ
3. యెలోహీమ్ పేరును వక్రీకరించి పలుకుతున్న తప్పుడు బోధ
4. పెంతెకోస్తు సీవాన్ 6 అనే తప్పుడు బోధ
5. నెలల ఆరంభ విషయములో (నెలపొడుపు) తప్పుడు బోధ
6. ఆమేన్ అనకూడదు అనే తప్పుడు బోధ
7. పస్కా అనబడిన పులియని రొట్టెల పండుగ అనే తప్పుడు బోధ
8. లూనార్ షబ్బాత్ అనే తప్పుడు బోధ
9. పిలుపు లేకపోయినా సేవ చేయవచ్చు అనే తప్పుడు బోధ
10. స్త్రీలు కూడా బోధించవచ్చును అనే తప్పుడు బోధ
11. అందరూ ఒకచోటే కాపురాలు పెట్టాలి అనే తప్పుడు బోధ
12. క్యాలెండర్ విషయములో తప్పుడు బోధ
13. కౌజు పిట్ట సమాజములు కౌజుపిట్ట బోధకులు
14. అబద్ధపు విశ్వాసులు
15. క్రొత్త నిబంధనను నమ్మని అబద్ద బోధకులు

ఈ పుస్తకములు కావలసినవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి.

**Cell : 98493 85038, 94400 85737**